# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

శనివారం | 1 | ఆగస్టు | 2026 | పేజీలు: 16


## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



15 లో



## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో
# అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి



7 లో

పి.మీరాహుస్సేన్ ఖాన్

ఫిర్యాదులు రీ-ఓపెన్ కాకుండా అర్థవంతమైన, శాశ్వత పరిష్కారం చూపాలి

అపరిష్కృత సమస్యల పరిష్కారానికే ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు

-విజయవాడ, మనంబ్యూరో




14 లో

## అంతర్గత జల రవాణాపై
# కేంద్రం ప్రత్యేక దృష్టి

జల్ వాహక్ పథకం వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి

లోక్‌సభలో ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్న

## ఎన్టీఆర్ జిల్లా ముసాయిదా
# ఓటర్ల జాబితా విడుదల



6 లో

జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాలకు అవకాశం

అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా

ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ

# విజ్ఞాన్ విద్యార్థి బత్తుల పవన్‌కు ఐఐఐటీ సీటు




**▸▸ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఐఐఐటీ సీటు సాధించడం గొప్ప విజయం**

**▸▸ తన్నీరు నాగేశ్వరరావు ప్రశంసలు**

జగ్గయ్యపేట 31 మనం న్యూస్‌: రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఐఐఐటీ) నూజివీడులో సీటు సాధించడం విద్యార్థి కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట విజ్ఞాన్ స్కూల్కు చెందిన విద్యార్థి బత్తుల పవన్ కుమార్ పదో తరగతిలో 588 మార్కులు సాధించి, ఎస్సీసీ కోటా ద్వారా ప్రతిష్టాత్మక ఐఐఐటీ లో సీటు పొందిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు , విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ తన్నీరు సుధారాణి శాలువా మరియు మెమెంటో తో విద్యార్థిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బత్తుల పవన్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్ జోసెఫ్ , తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**▸▸ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వినతులు స్వీకరించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట జూలై 31 మనం న్యూస్‌: పర్యాస సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో, శుక్రవారంనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట మండలంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, కుటుంబ, గ్రామీణ మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 24 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ - 10, పంచాయతీరాజ్ - 1, వ్యవసాయం - 2, మునిసిపల్ - 3, తల్లికి వందనం- 4, ఇతర శాఖలకు సంబంధించినవి - 4 అర్జీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ శిరీష, ఈ ఓ ఆర్ డి, యు జీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, హౌసింగ్ డీఈఈ, వీఆర్వోలు, సీవీఏపీ యూ బృందం, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ నుంచి ప్రతిపాదన వస్తే పేర్లు మారుస్తాం

**▸▸ బ్రహ్మానంద స్వాముల వారి మఠం షాపులను సొంత పేరున మార్చుకున్నారు**

**▸▸ కౌన్సిల్లో ఆరోపించిన వైస్ చైర్మన్ హాఫీజున్నిసా**

**▸▸ చైర్మన్ రాఘవేంద్ర వివరణ**

జగ్గయ్యపేట జూలై 31 మనం న్యూస్ ః పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం గల బ్రహ్మానంద స్వాముల వారి మఠం షాపులకు సంబంధించి మూడు షాపులను ప్రైవేటు వ్యక్తులు తమ పేరున మార్చుకున్నారని దీనిని స్వామి వారి పేరున మరల మార్చాలంటూ వైస్ చైర్మన్ హాఫీజున్నిసా కౌన్సిల్లో ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మ న్ హాఫీజున్నీ సా మాట్లాడుతూ పట్టణంలో ఎంతో చరిత్ర ప్రార్థిస్తాం కలిగిన బ్రహ్మానంద స్వామి వారి మఠం కు సంబంధించి మూడు షాపులను కొందరు వ్యక్తులు తమ పేరు న మార్చుకున్నారని దానికి పంపు వేయించేందుకు కూడా ప్రయత్నం చేశారని దీనిపై సమగ్ర విచారణ చేసి స్వామి వారి ఆస్తులను స్వామి వారి పేరున మార్చాలని అన్నారు. బ్రహ్మానంద స్వామి వారి మఠం ట్రస్ట్ భరద్వాజ్ , దేవాదాయ శాఖ వారు ఈ విషయమై పలుమార్లు మున్సిపాలిటీ దృష్టికి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్లారని అయిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మున్సిపాలిటీలో మఠం పేరున ఉండాల్సిన ఆస్తుల హక్కుల వివరాలు వ్యక్తుల పేరున ఎలా మారాయని అదే సామాన్యులు తమ ఇంటిపేరు లో మార్పుల కోసం అన్ని పత్రాలు చూపినా పేరు మార్చేందుకు కార్యాలయం చుట్టూ తిప్పు తున్నారని కానీ ఒక దేవాలయానికి సంబంధించిన షాపుల పేర్లను వ్యక్తుల పేరున ఎలా మార్చారంటూ వైస్ చైర్మన్ ప్రశ్నించారు. ఈ అంశంపై చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ ల మధ్య వాదోపవాదాలు జరిగాయి.దీనిపై చైర్మన్ రాఘవేంద్ర సమాధానమిస్తూ మఠం కు సంబంధించిన స్థలంలో గతంలో షాపులు సొంతంగానిర్మించు కున్నారని ప్రస్తుతం షాపుల పేర్లు మార్చుకున్న వారు తమ పేరున ఎలా మారాయో తమకు తెలియదని ఈ షాపులు మఠం స్థలానికి సంబంధించిన వేనని అంగీకరించారని దేవాదాయ శాఖ వారు తగిన వివరాలను అందిస్తే ఎవరి పేరున మార్చమంటే ఆ పేరున షాపుల ఆస్తి పన్ను వివరాలలో పేరు మారుస్తామని వివరించారు. మఠం ఆస్తులకు సంబంధించి , అన్యాక్రాంతం అయినట్లు పలు ఆరోపణలను వినిపిస్తున్నా యని దీనిపై సమగ్ర విచారణ కూడా చేయాలని మున్సిపల్ అధికారులను కోరినట్లు చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు.



# కూటమి పాలనలో అభివృద్ధికి చిరునామాలా ఆంధ్రప్రదేశ్



**▸▸ కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట, జూలై 31: మనం న్యూస్ ః కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని 5వ వార్డు, 38వ బూత్ పరిధిలోని వైవై కాలనీలో బూత్ ఇంచార్జ్ సిమ్మసర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థ నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు సమన్వయంతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అత్యాధునిక ఎల్ఎన్ 4 కృత్రిమ చేతులు

**▸▸ రెడ్ క్రాస్ నిర్వాహ కమిటీ సభ్యులు కర్లపాటి శ్రీనివాసరావు**




జగ్గయ్యపేట జులై 31 మనం న్యూస్‌: చేయి కోల్పోయి జీవనోపాధి, దైనందిన పనుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద దివ్యాంగులకు అత్యాధునిక ఎల్ ఎన్ 4 కృత్రిమ చేతులను ఉచితంగా అందించే చేయూత కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వాహక కమిటీ సభ్యులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ, రోటరీ డిస్ట్రిక్ట్ 3020,3150 సంయుక్తంగా చేపట్టిన చేయూత కార్యక్రమన్ని అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఈ కృత్రిమ చెయి సహాయంతో ఉపాధి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరులో ఆగస్టు 2న , విజయనగరంలో ఆగస్టు 16న, అనంతపురంలో ఆగస్టు 30న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోచేయి కింద భాగంలో కనీసం నాలుగు అంగుళాలు మిగులు చేయు ఉన్న దివ్యాంగులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ముందస్తుగా 88663 06969 నెంబర్ కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కాగా కార్యక్రమంలో అడ్వకేట్, రెడ్ క్రాస్ వత్సవాయి సబ్ బ్రాంచ్ ప్రతినిధి మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.



# కౌన్సిల్... రభస

పలు అంశాలపై సభ్యుల మధ్యన వాదోపవాదాలు

ఓడితే వారం రోజులే బాధ ,గెలిస్తే వార్డులో పనులు కాక ఐదేళ్ల నుంచి బాధే

14 వ వార్డు కౌన్సిలర్ వెంకట్ ఆవేదన

మున్సిపాలిటీలో పనులు చేయకుండానే కొందరు కాంట్రాక్టర్లు ,అధికారులు బిల్లులు చేసుకుంటున్నారు

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



జగ్గయ్యపేట జులై 31 మనం న్యూస్: కౌన్సిల్ పదవీకాలం ముగుస్తున్న వార్డుల్లో పనులు పూర్తికాక ప్రజల నుంచి తిట్లు తినాల్సి వస్తుందంటూ పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్లో ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు అంశాలపై కౌన్సిల్లో చర్చించారు. షాపుల లీజు అంశానికి సంబంధించి నెలలు గడిచిన తర్వాత షాపుల లీజు పొడిగింపు అంశం ఎజెండాలో కి తీసుకు రావడంపై వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ అధికారుల తీరును ప్రశ్నించారు. నెలల తరబడి ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ రాఘవేంద్ర సైతం గత ఆర్వో కావాలని కొన్ని షాపుల లీజులను ఆపారని మరల షాపుల లీజు ఆలస్యం కారణాలేంటంటూ అధికారులను ప్రశ్నించారు. వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ గత కమిషనర్ కష్టారావు హయాంలో జరిగిన అవకతవకలపై పలు ఆరోపణలను చేశారు. లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని దీనిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆయన హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఐదవ వార్డు సభ్యులు వట్టెం మనోహర్ సైతం గత కమిషనర్ కష్టారావు హయాంలో జరిగిన పనులపై పలు ఆరోపణలను చేసి సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.కౌన్సిల్ సభ్యులు పేరం సైదేశ్వర రావు మాట్లాడుతూ అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపులపై చర్యలు తీసుకోవటానికి ఇంకా ఎంత సమయం కావాలంటూ ప్రశ్నించారు. దీనిపై జనసేన తెలుగుదేశం సభ్యుల మధ్య కొంత సేపు వాడి వేడి చర్చ సాగింది. సభ్యులను చైర్మన్ రాఘవేంద్ర శాంత పరుస్తూ కౌన్సిల్ పదవీకాలం ముగుస్తున్నందున ఇప్పుడు షాపులపై చర్యలు తీసుకునేంత సమయం కౌన్సిల్కు ఉండదని అవకతవకలకు పాల్పడిన షాపులపై తగిన నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఓడి న వారికి వారం రోజులే బాధ, గెలిచి ఐదేళ్లు అవుతున్న వార్డులో పనులు కాక నిందలు భరించాల్సి వస్తోంది: కౌన్సిలర్ వెంకట్

ఓడిపోతే బాధ వారం రోజులే ఉంటుందని కానీ తాము గెలిచిన వార్డులో పనులు చేయలేక వార్డు ప్రజల చేత అమ్మనా బూతులు తినాల్సి వస్తుందని 14వ వార్డు కౌన్సిల్ సభ్యులు నకరికంటి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో నకరికంటి వెంకట్ మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి పనులు పూర్తికాక నానా ఇబ్బందులు పడుతున్నామని ఓట్లు వేసి గెలిపించిన వారికి పనులు చేయలేక వారి తిట్లు భరించలేక పోతున్నామని ఓడిపోయిన వాడికి వారం రోజులే బాధ ఉంటుందని, గెలిచిన సంతోషం కంటే ఐదు సంవత్సరాలు పనులు చేయలేక జనాలు చేత తిట్లు తింటున్నామని ఆవేదన తప్పడం లేదని అన్నారు. 21వ వార్డు సభ్యురాలు గీతారాణి మాట్లాడుతూ తన వార్డులో హాస్టల్లో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారుల దష్టికి తీసుకొని వస్తే పట్టించుకోలేదని వారికి మంచినీటి సరఫరా కోసం నానా ఇబ్బందులు పడ్డ వైనాన్ని వివరించారు. పలు సమస్యలను వివరించినా పరిష్కారం కాకపోవటంతో తాను పడిన ఇబ్బందులను కళ్ళనీళ్ళు పర్యంతమై గీతా రాణి వివరించారు. 31వ వార్డు సభ్యులు గింజపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ వార్డులో లైట్లు మంచినీరు శానిటేషన్ సమస్యపై అనేకమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే వారే లేరని అన్నారు. పలువురు కౌన్సిల్ సభ్యులు అధికారుల తీరును ఎండగడుతూ లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ పనులు చేసేందుకు ఎందుకు వెనుకాటుతున్నారంటూ ప్రశ్నించారు.

## డిఇ తీరును నిరసించిన చైర్మన్ రాఘవేంద్ర

మున్సిపల్ డి ఈ శివ కోటేశ్వరరావు తీరును మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తీవ్ర ఆక్షేపణ తెలిపారు. జీతాల బిల్లులు పెట్టడంలో కూడా ఆలస్యం చేస్తున్నారని వార్డుల్లో ప్రతిపాదించిన పనులు పూర్తి కావడం లేదని వాటి టెండర్లను సైతం పిలవడం లేదని లక్షలాది రూపాయల నిధులు వెనక్కి పోతున్నాయని డి ఈ పనితీరును తప్పుపట్టారు. మున్సిపాలిటీలో కొందరు అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై పనులు కాకుండానే పూర్తి చేసినట్లు బిల్లులు సష్టిస్తున్నారని అన్నారు. వివిధ పథకాల కింద ఒకే పనికి ప్రతిపాదనలు పెడుతున్నారని అన్నారు. అంశానికిసంబంధించి ,1600 ప్రతిపాదనలను గుర్తించామని వివరించారు. వాటిపై వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## అభివద్ధి పనులకుకోట్లాది రూపాయలతో ప్రతిపాదనలు

జగ్గయ్యపేట పట్టణంలో వివిధ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి విజయవాడ రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ వరకు రోడ్డు నిర్మాణానికి కోటి 35 లక్షల రూపాయలతో , అలానే బలుసుపాడు రోడ్డు క్రిస్టియన్ పేట నుంచి బలు సు పాడు వరకు 8 కోట్ల 95 లక్షల రూపాయలతో బలుసు పాడు రోడ్డు నిర్మాణానికి, అలానే ఎన్టీఆర్ జంక్షన్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు లేయర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు.

# విజయవాడ రైల్వే స్టేషన్లో చోరీ సొత్తు స్వాధీనం.. నిందితుడి అరెస్ట్



గాంధీనగర్ -జులై 31 (మనం న్యూస్): విజయవాడ రైల్వే స్టేషన్లో సాధారణ తనిఖీల సందర్భంగా ప్రభుత్వ రైల్వే పోలీసు (జీఆర్పీ), రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో చోరీ సొత్తుతో తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రూ.1.83 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఏపీ రైల్వే ఐజీపీ బి. రాజకుమారి ఆదేశాల మేరకు, విజయవాడ రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ సూచనలతో, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్.జి. జయసూర్య పర్యవేక్షణలో, జీఆర్పీ ఇన్స్పెక్టర్ జె.వి. రమణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాట్ఫారం నంబర్-10 ఉత్తర వైపున ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న మాచవరం కు చెందిన కొండక లక్ష్మణరావు (36) అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా డెల్ ల్యాప్టాప్, హెచ్పీ ఎలైట్ క్రోమ్బుక్ ల్యాప్టాప్, మోటో జీ-34 మొబైల్, రెండు ఒప్పో మొబైళ్లు, రెండు శామ్సంగ్ మొబైళ్లు, వివో మొబైల్, ఎన్డీఆర్ఎఫ్ గుర్తింపు కార్డు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పలు బ్యాంకు కార్డులు, డిజిటల్ చేతి గడియారం లభ్యమయ్యాయి.వీటిని పరిశీలించగా విజయవాడ రైల్వే పోలీస్ స్టేషన్లో నమోదైన నాలుగు చోరీ కేసులకు సంబంధించిన సొత్తుగా పోలీసులు గుర్తించారు. ఆ నాలుగు కేసుల్లో మొత్తం రూ.83,700 విలువైన డెల్ ల్యాప్టాప్, మోటో జీ-34 మొబైల్, రెండు ఒప్పో మొబైళ్లను రికవరీ చేశారు. అదనంగా యజమానులు గుర్తించని హెచ్పీ క్రోమ్బుక్ ల్యాప్టాప్, రెండు శామ్సంగ్ మొబైళ్లు, ఒక వివో మొబైల్, ఎన్డీఆర్ఎఫ్ గుర్తింపు కార్డు, ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పలు బ్యాంకు కార్డులు, డిజిటల్ చేతి గడియారం తదితర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి అంచనా విలువ సుమారు రూ.1 లక్షగా అధికారులు తెలిపారు.మొత్తంగా రూ.1,83,700 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు రిమాండ్కు తరలించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన జీఆర్పీ ఇన్స్పెక్టర్ జె.వి. రమణతో పాటు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# వెబ్ అప్లికేషన్ డెవలప్మెంట్ పై అవగాహనా సదస్సు



మైలవరం జులై 31 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఇన్ఫోస్టస్ ఏ సీ ఎం స్టూడెంట్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వెబ్ అప్లికేషన్ డెవలప్మెంట్ అనే అంశం పై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భావరాజు సాయి శశాంక్ , సీ ఈ ఓ ,ఇన్ఫోస్టస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు టెక్నాలజీ లో వచ్చిన మార్పులను తెలుసుకోవడమే కాకుండా ఆ టెక్నాలజీ రావడానికి గల కారణాలను విశదీ కరించారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా విద్యార్థులచే అప్లికేషన్ డెవలప్మెంట్ మరియు డిప్లాయి మెంట్ ఎలా చేయాలో దానిలో తీసుకోవాల్సిన మెళకు వలను ప్రయోగాత్మకం గా చూపించారు. ఈ కార్యక్రమంలో ఐ.టి ఇన్ ఛార్జ్ విభాగాధిపతి బి. శ్రీనివాస రావు, అధ్యాప కులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎం సి.హెచ్. మాలతీ, డి.విజయ కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

## ఏపీలోని 9 జిల్లాల్లో పీఎంఎఫ్‌బివై బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ

**గుంటూరు జులై 31 మనం న్యూస్:** 2026 ఖరీఫ్ సీజన్కి సంబంధించి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను (పీఎంఎఫ్బీవై) బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. అనకాపల్లి, బాపట్ల, చిత్తూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, కర్నూలు, ఎన్టీఆర్, పార్వతిపురం మన్యం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలు వీటిలో ఉన్నాయి. స్కీము కింద నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న రైతులను పథకంలో ఎన్రోల్ చేసేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తోడ్పాటు అందిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట సంబంధ రిస్కుల నుంచి ఎదురయ్యే ఆర్థిక ప్రభావాలను అధిగమించేందుకు, జీవనోపాధిని సంరక్షించుకునేందుకు పీఎంఎఫ్బీవైలో చేరడం వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీ) లేదా నేరుగా అధికారిక పీఎంఎఫ్బీవై వెబ్సైట్ ద్వారా రైతులు ఎన్రోల్ చేసుకోవచ్చు. అలాగే కటాఫ్ తేదీలోగా తమకు వర్తించే ప్రీమియంను చెక్ చేసుకుని, ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, కీటకాలు, వ్యాధుల వల్ల తలెత్తే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా పీఎంఎఫ్బీవై పంట బీమా పథకాన్ని అందిస్తున్నాయి.


## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్, జులై 31:(మనం న్యూస్):** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఉదయానికి శక్తినిచ్చే కాలిఫోర్నియా బాదం

**గాంధీనగర్ జూలై 31 మనం న్యూస్:** రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించడం ద్వారా శక్తి స్థాయిలు నిలకడగా ఉండటంతో పాటు మెరుగైన ఆహారపు అలవాట్లు అలవడతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. బిజీ జీవనశైలిలోనూ సులభంగా పాటించగల అలవాటుగా అల్పాహారంలో కాలిఫోర్నియా బాదంపప్పులను చేర్చుకోవాలని వారు పేర్కొన్నారు. కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు, మెగ్నీషియం, విటమిన్-ఇతో పాటు మొత్తం 24 రకాల పోషకాలు ఉండటంతో శరీరానికి అవసరమైన శక్తి, పోషణ అందుతుందని వివరించారు. అలాగే ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కలయిక ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేసి బరువు నియంత్రణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. మ్యాక్స్ హెల్త్కేర్ డయటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, సమతుల్య అల్పాహారం ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. న్యూట్రిషన్ అండ్



వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి కూడా కఠినమైన డైట్ల కంటే పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవడమే ముఖ్యమని సూచించారు. నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, కాలిఫోర్నియా బాదం తన రోజువారీ అల్పాహారంలో తప్పనిసరి భాగంగా మారిందని, ఇంట్లో ఉన్నా, ప్రయాణంలో ఉన్నా సులభంగా తీసుకెళ్లి వినియోగించవచ్చని తెలిపారు. చిన్న చిన్న ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లే దీర్ఘకాలిక శ్రేయస్సుకు దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## కృష్ణా జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా కె. శ్రీధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**మచిలీపట్నం: జూలై 31,(మనం న్యూస్):** కృష్ణా జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్వో) కె. శ్రీధర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా జిల్లా రెవెన్యూ అధికారి బాధ్యతలను చేపట్టారు. ఇంతకుముందు ఆయన ప్రకాశం జిల్లాలో వెలుగు ప్రాజెక్ట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహించారు. పరిపాలనలో తనకు ఉన్న అనుభవాన్ని జిల్లాలో సమర్థవంతమైన రెవెన్యూ పరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వినియోగిస్తానని ఈ సందర్భంగా డిఆర్ఓ తెలిపారు. అధికారులు, సిబ్బంది నూతన జిల్లా రెవెన్యూ అధికారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు స్వాగతం పలికారు.



# ప్రభుత్వాన్ని మేల్కొల్పేందుకు దేశవ్యాప్తంగా 'మిషన్ చలో గావ్ కీ ఔర్' రథయాత్ర

- **పంచాయతీలకు 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పూర్తి అధికారాలు కల్పించాలి**
- **అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ అధ్యక్షులు అశోక్ సింగ్ జాదోన్**

**జగ్గయ్యపేట, జూలై 31: మనం న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కుల అమలు, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను మేల్కొల్పేందుకు కాశ్మీర్ (శ్రీనగర్ )నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా 'మిషన్ చలో గావ్ కీ ఔర్' పేరుతో రథయాత్ర నిర్వహించనున్నట్లు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ అధ్యక్షులు అశోక్ సింగ్ జాదోన్ తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ కు విచ్చేసి గ్రామాలను సందర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామపంచాయతీని సందర్శించిన సందర్భంగా జగ్గయ్యపేట రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు. 73వ రాజ్యాంగ సవరణలో పేర్కొన్న 29 అంశాలపై



పంచాయతీలకు పూర్తి స్థాయిలో అధికారాలు, విధులు, నిధులు కల్పించాల్సిన అవసరం ఉందని అశోక్ సింగ్ జాదోన్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ వ్యవస్థకు తగిన ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరారు. ప్రజాప్రతినిధుల మాదిరిగానే సర్పంచులకు తగిన గౌరవ వేతనం, భత్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు స్మార్ట్ సిటీల గురించి మాట్లాడుతున్నట్లే 'స్మార్ట్ గ్రామాల' అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. దేశంలో 90 శాతం మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు గ్రామీణ ప్రాంతాల నుంచే ఎన్నికవుతున్నప్పటికీ, గ్రామాల సమస్యలకు పార్లమెంట్, శాసనసభల్లో తగిన ప్రాధాన్యత లభించడం లేదని పేర్కొన్నారు. దేశ బడ్జెట్ను పార్లమెంట్లో, రాష్ట్ర బడ్జెట్ను శాసనసభలో రూపొందించే విధంగానే గ్రామ పంచాయతీలకు కూడా తమ గ్రామ అవసరాలకు అనుగుణంగా పంచాయతీ బడ్జెట్ రూపొందించుకునే అధికారం ఉండాలని అన్నారు.ప్రతి గ్రామంలో రహదారులు, ఆరోగ్యం, విద్య, ఉపాధి, పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల అనుసంధానం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి గ్రామస్థుడికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల పిల్లలకు మెరుగైన, ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం బండిపాలెం గ్రామంలోని గోకుల షెడ్లు, బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్న పంట పొలాలను వారు సందర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తీరు పట్ల అశోక్ సింగ్ జాదోన్ సంతృప్తి వ్యక్తం



చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా గణనీయమైన మొత్తంలో పింఛన్లు అందించడం అభినందనీయ మని అన్నారు. అఖిల భారత పంచాయతీ పరిషత్( ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రథ సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అనేక సిసి రోడ్లు డ్రైన్లు పూర్తి చేశారన్నారు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయన్నారు నరేగా నిధులతో గోకులం షెడ్లు, డ్రైన్సు రోడ్లు త్రాగునీరు తదితర పనులు గడిచిన రెండు సంవత్సరాల్లో బాగా చేశారన్నారు . ఈ సందర్భంగా గ్రామస్తులు అఖిల భారత పంచాయతీ పరిషత్ ప్రతినిధులకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం వేదాద్రిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అడుసు మల్లి ప్రభాకర్ రావు ,బండిపాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నెమలి ఏసమ్మ బండిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి శ్రీకాంత్ బండిపాలెం ఫీల్ అసిస్టెంట్ నెమలి లత రమేష్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తాటి రామారావు సీనియర్ మేట్ శారద తదితరులు పాల్గొన్నారు.

## యువతను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇ.యస్.డి.పి

**గుంటూరు, జూలై 31 : (మనం న్యూస్ ప్రతినిధి):** యువతను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎంట్రప్రెన్యూర్షిఫ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఇ.యస్.డి.పి) అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.యువతను వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దేందుకు కేంద్రం ప్రభుత్వం ఇ.యస్.డి.పి. పథకము ప్రవేశ పెట్టిందన్నారు. గుంటూరు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మంత్రిత్వ శాఖ (ఖిసఉ) ర్యాంప్ (ఖఅక్మ) కార్యక్రమాల పరిధిలో ఇ.యస్.డి.పి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకము క్రింద 10 రోజుల పాటు ఎంట్రప్రెన్యూర్షిఫ్ గురించి, మరో 10 రోజులు వివిధ టెక్నికల్ కోర్సులలో శిక్షణ ఉచితంగా యివ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ యివ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంజనీరింగ్,డిగ్రీ, మేనేజ్మెంట్, ఫార్మసీ,డిప్లొమో,ఐటిఐ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు యస్.సి ,యస్.టి, మహిళలు,బిపిఎల్ వర్గాలు, మాజీ సైనికోద్యోగులు, దివ్యాంగులు అర్హులన్నారు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు గల యువతీ, యువకులు ఈ శిక్షణకు అర్హులని చెప్పారు. ఐ.టి, డిజిటల్ సేవలపై ట్రెడ్జ్ ఐటి సంస్థ శిక్షణ. గుంటూరు యనమదలలో గల కిట్స్ అక్షర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ కోర్సులు చదువుతున్న చివరి సంవత్సరము విద్యార్థులకు ఆగస్టు 3వ తేదీ వరకు ఎంట్రప్రెన్యూర్షిఫ్ కం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ డిజిటల్ సర్వీసెస్ పై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని కోర్సులలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలియజేసిందన్నారు.



ఆసక్తి గల అభ్యర్థులు 63006069315 నెంబరుకు సంప్రదించవచ్చని వివరించారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

- చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం
- అనాసాగరంలో ఇంటింటికీ 'రెండేళ్ల నమ్మకం' సంక్షేమ విజయాల కరపత్రాల పంపిణీ.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**నందిగామ,జులై31(మనం న్యూస్)ః** అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వమే చిరునామా అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం 1వ వార్డు అనాసాగరం నందు శుక్రవారం కూటమి నేతలతో కలిసి 'అభివృద్ధి సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం - కుటుంబ ప్రభుత్వం సంక్షేమ విజయాలు' కరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ కొత్త రూపు దాల్చనుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, కూటమి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్ లెట్ స్టోర్‌లలో తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాలు



**గుంటూరు, జూలై 31(మనం ప్రతినిధి)ః** రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్ లెట్ స్టోర్ లలో తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాలను శనివారం నుండి ప్రారంభిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, వ్యాపారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈ క్రింది ప్రాంతాలలో గల రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్ లెట్ స్టోర్ లలో తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గుంటూరు పశ్చిమ మండలంలో చుట్టుగుంట రైతు బజార్,గుంటూరు తూర్పు మండలంలో బస్ స్టాండ్ వద్ద గల రైతు బజార్,పొన్నూరు మండల కేంద్రం పొన్నూరు రైతు బజార్, తెనాలి మండల కేంద్రంలో జి.ఐ రైతు బజార్,మంగళగిరి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో గల రైతు బజార్,తాడికొండ మండల కేంద్రంలో శ్రీ రామ అప్పాజీ నిలయం,గాంధీ బొమ్మ సెంటర్,ప్రతిపాడు మండల కేంద్రంలో విజయ కృష్ణ జనరల్ స్టోర్స్ లో విక్రయించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆగస్టు 1న 2,24,793 లక్షల మంది లబ్ధిదారులకు రూ.98.12 కోట్ల ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ



**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

**విజయవాడ: జూలై 31,(మనం న్యూస్)ః** జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా ఆగస్టు 1వ తేదీన విస్తృత స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మొత్తం 2,24,793 మంది లబ్ధిదారులకు రూ.98.12 కోట్ల విలువైన సామాజిక పింఛన్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద ప్రతినెల మాదిరిగానే ఈసారి కూడా పింఛన్లను సమయానికి అందించేందుకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం నుంచే స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందజేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.98,11,85,500 కోట్ల నిధులను పంపిణీకి సిద్ధం చేసి, పారదర్శకంగా, సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంతో పింఛన్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. పంపిణీ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రతి లబ్ధిదారునికి పింఛన్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**అనంతపురం, జూలై,31,(మనం న్యూస్)ః** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# రహదారులన్నీ పరిశుభ్రంగా ఉండాలి



- ఇంచార్జ్ కమిషనర్ ఏ రవీంద్రరావు

**విజయవాడ,జూలై, 31,(మనం న్యూస్)ః** రహదారులన్నీ పరిశుభ్రంగా ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎ. రవీంద్రరావు అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని బాలాజీనగర్, స్క్రూ బ్రిడ్జి, మధురానగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య పనులు నాణ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బాపనయ్య నగర్ సాయిబాబా ఆలయం సమీపంలోని అన్నా క్యాంటీన్ను పరిశీలించారు. క్యాంటీన్లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, తాగునీటి సదుపాయం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా ప్రభుత్వ అతిథి గృహం



**నందిగామ,జులై31(మనం న్యూస్)ః** ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల కోసం వినియోగించే నందిగామలోని ప్రభుత్వ అతిథి గృహం నిర్వహణ లేక అధ్వానంగా మారింది. ప్రాంగణం మొత్తం గడ్డి, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయి చిన్నపాటి అడవిని తలపిస్తోంది. అతిథి గృహంలోచెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వ అతిథి గృహాన్ని వెంటనే శుభ్రపరిచి, అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.




# ఎన్టీఆర్ జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

- జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాలకు అవకాశం
- అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా
- ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ

విజయవాడ: జూలై 31,(మనం ప్రతినిధి)ః భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ సర్-2026) కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ శుక్రవారం విజయవాడ కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారికంగా విడుదల చేశారు.

## జిల్లాలో 15.89 లక్షల మంది ఓటర్లు నమోదు

ముసాయిదా ఓటర్ల జాబితా-2026 ప్రకారం జిల్లా జనాభా 24,45,334 కాగా, మొత్తం 15,89,731 మంది ఓటర్లు నమోదయ్యారు. వారిలో 7,71,648 మంది పురుషులు, 8,17,936 మంది మహిళలు, 147 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే అధికంగా నమోదవడం విశేషం. స్త్రీ-పురుష నిష్పత్తి 1060 కాగా, ప్రతి వెయ్యి మంది జనాభాకు 650 మంది ఓటర్లు ఉన్నారు.

## పిడబ్ల్యూడీ, సర్వీస్ ఓటర్ల వివరాలు

జిల్లాలో 13,755 మంది దివ్యాంగ (క్రీ) ఓటర్లు నమోదయ్యారు. అలాగే 367 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, వారిలో 337 మంది పురుషులు, 30 మంది మహిళలు ఉన్నారు.

1936 పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా జాబితా అందుబాటులో ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్ఓ) కార్యాలయాలు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల (ఏఈఆర్ఓ) కార్యాలయాలు, అలాగే 1,936 పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచారు.

## క్లెయిమ్లు, అభ్యంతరాలకు నెల రోజుల గడువు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ముసాయిదా జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు అవసరమైతే జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు సంబంధిత బూత్ లెవల్ అధికారి (ఆఔ), తహశీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి (అఉఖ), ఎన్నికల నమోదు అధికారి (ఉఖ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.నోటీసుల జారీ, అభ్యంతరాల పరిష్కారం సెప్టెంబర్ 28 వరకు సవరణల ప్రక్రియలో భాగంగా జూలై 31 నుంచి సెప్టెంబర్ 28, 2026 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్లు, అభ్యంతరాల పరిశీలన, విచారణ, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా

అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్ల పరిష్కారం అనంతరం 2026 అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా అధికారికంగా ప్రచురించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం-6తో పాటు అ్ఖుఢుఛ-్స సమర్పించి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణలో అవసరమైన వివరాలు సమర్పించని వారు లేదా సమర్పించిన వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులోపు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు.

## గుర్తింపు కోసం 11 రకాల చెల్లుబాటయ్యే పత్రాలు

ఓటరు నమోదు లేదా వివరాల ధృవీకరణ కోసం క్రింది పత్రాల్లో ఏదైనా సమర్పించవచ్చు. ప్రభుత్వం/పీఎస్యూ ఉద్యోగి లేదా పింఛనుదారుల ఐడీ / ౖ 01-07-1987కు ముందు ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రం

జనన ధ్రువీకరణ పత్రం పాస్పోర్ట్ మెట్రిక్యులేషన్ లేదా విద్యా ధ్రువపత్రం శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం (ఖఇ) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం ఆఇ / ఖఇ / ఖీ కుల ధ్రువీకరణ పత్రం (వర్తించే ప్రాంతాల్లో)కుటుంబ రిజిస్టర్ ప్రభుత్వం జారీ చేసిన భూమి లేదా ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం నియోజకవర్గాల వారీగా సాధారణ ఓటర్లు తిరువూరు (ఎస్సీ): 1,95,574 మంది (పురుషులు - 96,252, మహిళలు - 99,316, థర్డ్ జెండర్ - 6) విజయవాడ పశ్చిమ: 2,35,721 మంది (పురుషులు - 1,15,786, మహిళలు - 1,19,902, థర్డ్ జెండర్ - 33) విజయవాడ సెంట్రల్: 2,59,092 మంది (పురుషులు - 1,25,076, మహిళలు - 1,33,967, థర్డ్ జెండర్ - 49)₹ విజయవాడ తూర్పు: 2,49,985 మంది (పురుషులు - 1,21,442, మహిళలు - 1,28,522, థర్డ్ జెండర్ - 21) మైలవరం: 2,64,459 మంది (పురుషులు - 1,27,737, మహిళలు - 1,36,702, థర్డ్ జెండర్ - 20) - జిల్లాలో అత్యధిక ఓటర్లు నమోదైన నియోజకవర్గం. నందిగామ (ఎస్సీ): 1,91,709 మంది (పురుషులు - 92,883, మహిళలు - 98,818, థర్డ్ జెండర్ - 8) జగ్గయ్యపేట: 1,93,191 మంది (పురుషులు - 92,472, మహిళలు - 1,00,709, థర్డ్ జెండర్ - 10)నియోజకవర్గాల వారీగా సర్వీస్ ఓటర్లు తిరువూరు (ఎస్సీ) - 48 మంది

₹ విజయవాడ పశ్చిమ - 58 మంది₹ విజయవాడ సెంట్రల్ - 67 మంది (జిల్లాలో అత్యధికం) విజయవాడ తూర్పు - 60 మంది మైలవరం - 43 మంది నందిగామ (ఎస్సీ) - 41 మంది జగ్గయ్యపేట - 50 మందిఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, తప్పులులేకుండా రూపొందించడమే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. భారత ఎన్నికల సంఘం 09-09-2025 తేదీ ౕా.23/2025-ఉఖఱ/గౌజూ.ఐఐ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి

ప్రతి ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన సవరణలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పాల్గొని జిల్లాకు పూర్తిస్థాయి, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, బిజెపి ప్రతినిధిలు కె.గణేష్, పి.సురేష్ బాబు, బీఎస్పీ ఏ.పవన్ కుమార్, టిడిపి ప్రతినిధి వై.రామయ్య, వైయస్సార్సీపి ప్రతినిధి వై.ఆంజనేయ రెడ్డి, జెఎస్పి ప్రతినిధి జె.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సెక్షన్ డిప్యూటీ తహసిల్దార్లు అనూష్ కుమార్, రెడ్డి పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో
# అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

- ఫిర్యాదులు రీ–ఓపెన్ కాకుండా అర్థవంతమైన, శాశ్వత పరిష్కారం చూపాలి
- అపరిష్కృత సమస్యల పరిష్కారానికే ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు



(విజయవాడ,మనం బ్యూరో): ప్రజల నుంచి అందుతున్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులను అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా పరిశీలించి, రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి లేకుండా శాశ్వత, అర్థవంతమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు ఫలితాలపై దృష్టి సారించాలని సూచించారు. 'ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు- సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలుగు శుక్రవారాలు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, నాలుగో విడత కార్యక్రమాన్ని శుక్రవారం పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ రోడ్డులోని నల్లూరివారి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులతో సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, విజయవాడ తూర్పు నియోజకవర్గంలో జూలై 3, 10, 17 తేదీల్లో నిర్వహించిన మూడు విడతల ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో 241 అర్జీలు స్వీకరించగా, నాలుగో విడతలో 137 అర్జీలు అందాయని తెలిపారు. దీంతో నాలుగు విడతల్లో మొత్తం 378 అర్జీలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలోని అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న అధికారులను ఆయన అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా పీజీఆర్ఎస్ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, ప్రజలకు తక్షణ పరిష్కారాలు అందించే సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలో నాలుగు విడతల ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వీఎంసీ జోనల్ కమిషనర్ ప్రభు కుమార్, అడిషనల్ కమిషనర్ శకుంతల, వివిధ శాఖల జిల్లా అధికారులు, వీఎంసీ సిబ్బంది, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




విజయవాడ, జూలై,31,(మనం న్యూస్): :భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

## పట్టాభిపురం పోలీసుల చాకచక్యంతో వరుస చోరీల నిందితుడు అరెస్ట్

**- రూ.35,000 నగదు స్వాధీనం**



గుంటూరు జూలై 31 (మనం న్యూస్ ప్రతినిధి): పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన Cr.No.433/2026 U/s 303(2) BNS కేసును దర్యాప్తు చేస్తున్న సందర్భంగా, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బృందావన్ గార్డెన్స్లోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు వెనిగళ్ల సాయికృష్ణ, ఖి/౹ా నాగేశ్వరరావు, 44 సం, కులం తెలగ ఖ/౹ా పులిచర్ల నిలయం, కళ్యాణి రోడ్డు, గుంటూరు టౌన్ గా గుర్తించబడినాడు. అతడు గతంలో కూడా పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. ఇటీవల బెయ్యి జైలు నుంచి విడుదలైన అనంతరం, మళ్లీ డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడు 29-07-2026న విద్యానగర్ రోడ్డులో డాన్ బోస్కో స్కూల్ సమీపంలోని బిషప్ హౌస్ ముందు పార్క్ చేసి ఉన్న కారులో నుంచి నగదు దొంగిలించినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ.35,000 నగదు స్వాధీనపరచుకున్నారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అతని ని రిమాండ్ కు తరలించినారు.

## 'మన డబ్బులు - మన లెక్కలు' యాప్పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం



విజయవాడ,జూలై, 31,(మనం న్యూస్): మెప్మా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మన డబ్బులు - మన లెక్కలు' మొబైల్ యాప్పై స్వయం సహాయక సంఘాల (యస్ హెచ్ జి ) మహిళలకు అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్లో కనకమేడల కళ్యాణ మండపంలో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మెప్మా స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్ జి. వెంకట నారాయణ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు 'మన డబ్బులు - మన లెక్కలు' యాప్ను మెప్మా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సంఘాల ఆదాయం, వ్యయం, పొదుపు, రుణాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుందని తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు యాప్ను వినియోగించి డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డిజిటల్ ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, పారదర్శక లెక్కల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీఓ ఉమామహేశ్వరి, టీఈ శేఖర్, టీఈ నాగేంద్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సిఓలు), రిసోర్స్ పర్సన్లు (ఆర్పిలు), స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలి

నందిగామ,జులై31(మనం న్యూస్): నందిగామ ఆర్డీవోకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విలేకరులు వినతిపత్రం అందించారు. సీనియర్ విలేకర్లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ స్కీములు అందించాలని, 60 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**రాజమహేంద్రవరం, జూలై,31,(మనం న్యూస్)ః** :భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మ ృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# లేఖల రాజకీయాలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కు హితవు

- **రెండేళ్లలో గన్నవరం నియోజకవర్గంలో 9,281 సమస్యలకు పరిష్కారం చూపామని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం**



**హనుమాన్ జంక్షన్: జూలై 31 ( మనం న్యూస్ )ః** బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో శనివారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు.స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు .అలాగే గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజల కోసం నిత్యం పనిచేస్తానని, మోసపూరిత రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు.ప్రజలకు తలవంపులు తెచ్చే రాజకీయాలు చేయబోనని, విమర్శలకు దిగకపోయినా తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్లే నీటి సమస్యకు ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమస్యలపై తాను ఎప్పటికప్పుడు అధికారులతో, ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కార మార్గాలు అన్వేషించానని చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా తాను ఏదో తన లేఖలు వల్లే సమస్య పరిష్కారం అయినట్లు మాజీ ఎమ్మెల్యే అనుకుంటున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తీరుపై విమర్శలు గుప్పిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కంటే రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు.రైతులకు గతంలో మోటార్లు ఇచ్చిన విషయం నిజమేనని, అయితే అనంతరం వాటిని తిరిగి తీసుకెళ్లిన విషయమూ అంతే వాస్తవమని వ్యాఖ్యానించారు. రైతుల పట్ల కపట ప్రేమ కాకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలని హితవు పలికారు.గ్రామ అభివృద్ధికి గత రెండేళ్లలో పలు పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి 15 కేవీ విద్యుత్ లైన్ విస్తరణ,సీసీ రోడ్ల నిర్మాణం, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ,బీసీ కమ్యూనిటీ హాల్, జల్ జీవన్ మిషన్ పనులు,పంట బోదెల అభివృద్ధి తదితర పనులకు నిధులు మంజూరు చేశామని తెలిపారు.మొత్తం రూ.1.89 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, అదనంగా రూ.73 లక్షల విలువైన జల్ జీవన్ మిషన్ పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండా అని, రెండేళ్లలోనే నియోజకవర్గంలో 9,281 సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.చెప్పిందే చేస్తానని,చేసేదే చెబుతానని, ఓట్ల కోసం రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు.అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా దర్బార్లో పాల్గొని గ్రామ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే సంక్షేమం.. ఇంటింటికీ టీడీపీ ప్రచారం

- **61వ డివిజన్లో బొండా సిద్ధార్థ ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం'**

**విజయవాడ, సెంట్రల్ జూలై 31 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 61వ డివిజన్లో ఉత్సాహంగా సాగింది.శుక్రవారం సాయంత్రం పాత పాయకాపురంలోని వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద నుంచి టీడీపీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ సేవలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలు సూచించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బంది సంక్షేమమే శాఖ ప్రాధాన్యం



- **ప్రతి సమస్యకు నిబంధనల మేరకు త్వరిత పరిష్కారం**
- **జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్**

**గుంటూరు జూలై 31 (మనంప్రతినిధి)ః** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే 'పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే' కార్యక్రమంలో శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ పాల్గొని, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు,విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నుండి వ్యక్తిగత, సేవా సంబంధిత సమస్యలు, బదిలీలు,పదోన్నతులు, సెలవులు,వైద్య అవసరాలు మరియు ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి వినతిని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి,శాఖ నిబంధనలకు అనుగుణంగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సిబ్బంది సమస్యలు సకాలంలో పరిష్కారమైతే విధి నిర్వహణలో మరింత సామర్థ్యం,నిబద్ధత, ఉత్సాహం పెరుగుతాయని పేర్కొన్నారు.బదిలీలు, పదోన్నతులు,ఇతర పరిపాలనా నిర్ణయాలు శాఖ నిబంధనలు, ఖాళీలు, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా చేపడతామని స్పష్టం చేశారు.పోలీస్ సిబ్బంది ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎస్పీ, సిబ్బంది సంక్షేమం మెరుగుపడితేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించగలమన్నారు. అదేవిధంగా ప్రతి పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ,సమయపాలన, అంకితభావంతో వ్యవహరించాలని, ప్రజలతో మర్యాద పూర్వకంగా మెలుగుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం, భద్రతాభావం మరింత పెంపొందేలా సేవలందించాలని సూచించారు. పోలీస్ శాఖ ఒక కుటుంబం. ఎరస్పర సహకారం, సమన్వయం,పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే సంస్థ మరింత బలోపేతం అవుతుంది.పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది,అని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ పేర్కొన్నారు.

# 26వ డివిజన్లో 10 బూత్ల పరిధిలో డోర్-టు-డోర్ ప్రచారం



**విజయవాడ సెంట్రల్, జూలై 31 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం 26వ డివిజన్లో కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ ఇన్చార్జి వల్లభనేని సతీష్ ఆధ్వర్యంలో 169, 189, 190, 191, 192, 193, 194, 195, 196, 197 బూత్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తోట పాండు, కూటమి నాయకులు, బూత్ ఇన్చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్, నంద్యాల - గుంటూరు సెక్షన్లో సమగ్ర తనిఖీలు నిర్వహించారు



**గుంటూరు, 31 జూలై( మనం న్యూస్ ప్రతినిధి) ః** దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో నంద్యాల - గుంటూరు సెక్షన్ తనిఖీ సురక్షిత ప్రయాణం, మౌలిక సదుపాయాలు మరియు ప్రయాణికుల వసతులపై సమీక్ష దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్, నంద్యాల - గుంటూరు సెక్షన్లో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. మార్గమధ్యంలో భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ సామర్థ్యం మరియు ప్రయాణికుల సౌకర్యాలను ఆయన సమీక్షించారు. ఈ తనిఖీ నంద్యాల రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైంది. అక్కడ 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద జరుగుతున్న పునర్నిర్మాణ పనులను జనరల్ మేనేజర్ వివరంగా పరిశీలించారు. ప్రయాణికుల వసతులను తనిఖీ చేసి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతను, వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సిబ్బంది విశ్రాంతి గది మరియు క్రూ లాబీని పరిశీలించి, రైల్వే సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వీరికి ఆధునిక వసతులు కల్పించడం వల్ల సురక్షితమైన మరియు సమర్థవంతమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. అనంతరం గాజులపల్లె రైల్వే స్టేషన్లో సిగ్నలింగ్ టెలికమ్యూనికేషన్స్ రిలే రూమ్ను ఆయన తనిఖీ చేశారు. ఆ తర్వాత చలమ - దిగువమెట్ట సెక్షన్లో నిర్మాణంలో ఉన్న రైల్వే టన్నెల్ పనులను, భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. పనుల నాణ్యతను, భద్రతా నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తరువాత, కంభం చెరువు - కంభం సెక్షన్లోని లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 219ని పరిశీలించి, గేట్మ్యాన్తో మాట్లాడారు.సేఫ్టీ రిజిస్టర్ల నిర్వహణ మరియు కార్యాచరణ సన్నాహకాలను తనిఖీ చేశారు. మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్లో సందీప్ మాథూర్ రైల్వే భద్రతా వ్యవస్థలు మరియు స్టేషన్ మౌలిక సదుపాయాలను విస్తృతంగా పరిశీలించారు.పట్టాల ఆరోగ్యాన్ని, నిర్వహణ ప్రమాణాలను అంచనా వేయడానికి నిర్వహించే అల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ టెస్టింగ్ను, పాయింట్లు మరియు క్రాసింగ్లను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు.స్టేషన్ సౌకర్యాలను మరియు సమగ్ర భద్రతా సన్నద్ధతను సమీక్షించిన ఆయన, అత్యున్నత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జనరల్ మేనేజర్తో పాటు గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సాధనా సేన్, వివిధ విభాగాల అధిపతులు మరియు ఇతర ముఖ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు. జారీ చేసిన వారు: డి. వినయ్ కాంత్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ , దక్షిణ తీర రైల్వే, గుంటూరు డివిజన్.

# కూటమి ప్రభుత్వ హామీ నెరవేరుతోంది..

- **నందిగామకు కృష్ణా జలాలు చేరువ!**
- **మెగా వాటర్ పైలట్ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**
- **నాణ్యతలో రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**నందిగామ,జూలై31(మనం న్యూస్):** నందిగామ పట్టణ ప్రజలకు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన కృష్ణా జలాలను అందించాలనే కూటమి ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం నందిగామ పట్టణం 9వ వార్డు



ముక్కపాటి కాలనీలో శరవేగంగా కొనసాగుతున్న మెగా వాటర్ పైలట్ ప్రాజెక్టు పనులను అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, పైపులైన్ ఏర్పాటు, నాణ్యత ప్రమాణాలు, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం అందించే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి కృష్ణా జలాలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులకు శాశ్వత ముగింపు పలకడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నందిగామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నందిగామను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామినేని ఉదయభాను జన్మదిన సి డి పి ని ఆవిష్కరించిన సామినేని విమల భాను



**జగ్గయ్యపేట జులై 31 మనం న్యూస్ః** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోషల్ మీడియా జనసేన ఎన్టీఆర్ జిల్లా పేజీ ఆర్గనైజర్ ప్రసాదపు కేదార్ నాథ్ రూపొందించిన కామన్ డీపీ (సి డి పి), పుట్టినరోజు పోస్టర్ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను ఆవిష్కరించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నేతలు, వీర మహిళలు,అభిమానులు సమక్షంలో సిడిపిని విమల భాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విమల భాను మాట్లాడుతూ, ఉదయభాను జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కృషి చేస్తున్న జనసైనికులు, వీరమహిళలు, సోషల్ మీడియా కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ కొలగాని రాము, నందిగామ సొసైటీ చైర్మన్ కొట్టే బద్రి, జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, బీసీ నాయకులు కోసూరి ప్రహ్లాద్, తిరుమల గిరి దేవస్థానం డైరెక్టర్ చిలుకూరు శిరీష, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుడుము శైలజ,లక్ష్మీ నారాయణ, జనసైనికులు జొన్నలు రామకోటేశ్వరరావు, నాగేంద్ర, కేదార్, మణికంఠ, భరత్ సాయి, గోపి, వీరమహిళలు ,కృష్ణ నాయుడు, సునీత, సింధు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**చిత్తూరు, జూలై,31,(మనం న్యూస్)ః** :భారత దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# మెడికల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు

- **అందచేసిన జి జి హెచ్ సూపరిండెంట్**

**గుంటూరు జూలై 31 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు జిల్లా డి ఈ ఓ అభ్యర్థన మేరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గుంటూరు సూపరింటెండెంట్ స్పెషల్ మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా లోకల్ క్యాడర్ రి ఆర్గనైజేషన్ కొరకు జిల్లా విద్యాశాఖ లో పనిచేస్తున్న టీచింగ్ మరియు బోధనేతర సిబ్బందికి మెడికల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు,శనివారం 36 మంది మెడికల్ బోర్డు పరీక్షలకు హాజరు గాక వివిధ డిపార్ట్మెంటల్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించిన అనంతరం 32 మందికి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంకి సంబంధిత పత్రాలు అందించారు.ఈ



మధ్యకాలంలో ఇలా పరీక్షలు చేసిన రోజే పత్రాలు అందించడం ప్రభుత్వం తరపున వేగవంతమైన మరియు పారదర్శకమైన పరిపాలనలో భాగమని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ దుర్గ ప్రసాద్ తెలిపారు .

# కేఎల్ యూనివర్సిటీలో 'నేను రెడీ' మెరుపులే



**తాడేపల్లి, జూలై 31, మనం న్యూస్ః** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో హీరో కోనేరు హవీష్, కావ్య థాపర్ జంటగా నటిస్తున్న 'నేను రెడీ' చిత్రంలోని 'మెరుపులే' పాట విడుదల కార్యక్రమం జరిగింది. ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ ముఖ్య అతిథిగా హాజరై పాటను విడుదల చేశారు. దర్శకుడు నక్కిన త్రినాధరావు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కమర్షియల్ ఎంటర్టైనర్గా రూపొందుతోందని చిత్ర బృందం తెలిపింది. 'మెరుపులే' పాట చాలా బాగుందని, హవీష్-కావ్య జోడీ ఆకట్టుకుంటోందని వినాయక్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, యూనివర్సిటీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




కర్నూల్, జూలై.31,(మనం న్యూస్)ః భారత దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వోహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ తో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గ రైతంగానికి చంద్రబాబు ఇస్తున్న వరం - ముక్త్యాల లిఫ్ట్

- జూన్ 20 27 నాటికి ముక్త్యాల లిఫ్టు పనులు పూర్తి
- తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్

జగ్గయ్యపేట జూలై 31 మనం న్యూస్ః జగ్గయ్యపేట నియోజకవర్గం రైతాంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇస్తున్న వరం ముక్త్యాల లిఫ్టు పథకం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్ అన్నారు. వేదాద్రి వద్ద నిర్మిస్తున్న ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్ శుక్రవారం నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తొండపు దశరథ జనార్ధన్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ రైతాంగానికి చెరువు మాధవరం చెరువు నుండి ఎన్ ఎస్ పి16 వ బ్రాంచ్ డివిఆర్ కాలువ ద్వారా, దాములూరు మేజర్ ద్వారా, మున్నేరు పై పోలంపల్లి ఆనకట్ట ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని సుమారు 90 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలలో అధికంగా నీరు వాడటం వలన రాష్ట్ర విభజనకు ముందు నుండే కాలువ చివరి భూములకు నీటి ఎద్దడి వచ్చేది అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇంకా నీటి సమస్య పెరిగి రైతాంగం వేసిన పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. భవిష్యత్లో సాగునీటి సమస్య నివారణకు కృష్ణా నది నీటిని లిఫ్ట్ ద్వారా అందించటానికి ప్రయత్నాలు ప్రారంభించాం అన్నారు. పలు సమావేశాలను ఏర్పాటు చేసి చర్చించినట్టు తెలిపారు. మాజీమంత్రి నెట్టెం రఘురాం ,ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి ఈ ప్రతిపాదనను వివరించినట్లు తెలిపా రు . చంద్రబాబు ఆదేశాలతో స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల వనరుల శాఖ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అనేక పరిశీలనలు ప్రతిపాదనలతో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. 2019 ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముక్త్యాల ఎత్తిపోతల పథకానికు వర్చువల్ గా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు అని తెలిపారు .2019 - 24 మధ్యన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి అన్నారు. వచ్చే సంవత్సరం 2027 జూన్ నాటికి ఈ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ విజయ్ కుమార్,మెగా జిఎం సతీష్, డి ఈ అజిత్ జెఇ రాజేష్, నేతలువేకినీటి గోపాలకృష్ణమూర్తి, కట్టా వెంకట నరసింహారావు, ఏలూరు గోపాలరావు గద్దం హుస్సేన్ రామారావు, నూతలపాటి కృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, అడుసుమల్లి ప్రభాకర్, పూర్ణ, వంశీ, శివ నాయక్, జగజీవన్, తూ మాటి నాగేశ్వరరావు, నారాయణ జ్వాలా నాయక్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతాంగం పాల్గొన్నారు. రైతులు స్కీమ్ ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిజంగా మాకు ఇచ్చిన వరం అనిఇది పూర్తయి నట్లయితే సాగునీటి సమస్య తీరుతుందని ఆనందం వ్యక్తం చేసినారు.



# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

- లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ నేతల డిమాండ్

విజయవాడ, తూర్పు జూలై 31 (మనం న్యూస్): డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వాటిపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహనావు, తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలకు కూడా నీట్ తరహాలోనే ప్రాధాన్యం ఉందన్నారు. పరీక్ష నిర్వహణ, స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పారదర్శకత లేదని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి ఉంటే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ 'మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ'గా మారిందని విమర్శించారు. డీఎస్సీ వ్యవహారంపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆగస్టు 3, 4 తేదీల్లో టౌన్హాల్ సమావేశాలు, 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు, 10వ తేదీన నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహిస్తామని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్మోహనావు, మల్లాది విష్ణు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ నుంచి స్పోర్ట్స్ కోటా వరకు అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. డీఎస్సీ నియామకాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.



# మినుము రైతులకు బీమా పరిహారం అందించాలి



- పంటల బీమా గడువు పొడిగించాలని కలెక్టర్‌కు వైసీపీ వినతి

విజయవాడ, తూర్పు జూలై 31 (మనం న్యూస్): మినుము రైతులకు పంట బీమా పరిహారం చెల్లించడంతో పాటు పత్తి, మిర్చి తదితర పంటల బీమా గడువును పొడిగించాలని కోరుతూ వైఎస్సార్సీపీ నాయకులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని నల్లూరివారి కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఈ వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించారు. నందిగామ నియోజకవర్గంలోని మినుము రైతులకు రావాల్సిన పంట బీమా పరిహారం, ఇతర పంటల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మిర్చి, వరి, మినుము, పొగాకు, పత్తి రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని, అర్హులైన ప్రతి రైతుకు వెంటనే పరిహారం అందించాలని కోరారు. ఈ అంశంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ, నందిగామ నియోజకవర్గంలో సుమారు 3,500 హెక్టార్లలో మినుము సాగు జరుగుతోందని, అయితే పంట బీమా జాబితాలో మినుమును చేర్చకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. పెసర పంటకు బీమా అమలు చేసి, మినుముకు వర్తింపజేయకపోవడం సరికాదన్నారు. సాగు వ్యయం పెరిగినా ఇన్పుట్ సబ్సిడీ, పంట బీమా అందడం లేదని, పొడైన ప్రతి ఎకరాన్ని ఈ-క్రాప్లో నమోదు చేసి ఉచిత బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో పత్తి, మిర్చి సాగు ఎక్కువగా జరుగుతుందని చెప్పారు. పీఎం ఫసల్ బీమా యోజన గడువు జూలై 31తో ముగియనున్న నేపథ్యంలో ఇంకా సుమారు 30 శాతం మంది రైతులు బీమా నమోదు చేసుకోలేదని తెలిపారు. అందువల్ల పత్తి పంట బీమా గడువును మరో 15 రోజులు, మిర్చి పంట బీమా గడువును ఆగస్టు చివరి వరకు పొడిగించాలని కలెక్టర్ను కోరినట్లు చెప్పారు. ప్రస్తుతం నాట్లు పూర్తికాకముందే గడువు ముగించడం రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు.

# మురుగు కాలువల సమస్యలు లేకుండా చూడండి



▸▸ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు పశ్చిమ జూలై 31 (మనం న్యూస్ ప్రతినిధి):** నియోజకవర్గంలోని చిన్న, సన్నగల్లీల్లోనూ మురుగు కాలువల సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళామాధవి ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.18వ డివిజన్ వడ్డెగూడెం ప్రాంతానికి చెందిన ప్రజలు మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణం, పార్కులోని భారీ వృక్షం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు, సైడ్ కాలువల్లో మంచినీటి పైపులు ఉండటంతో కలుషితమయ్యే ప్రమాదాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన గళ్ళా మాధవి సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మాకుల విజయ భాస్కరరావు,ప్రధాన కార్యదర్శి షేక్ సందాని ఎమ్మెల్యే గళ్ళా మాధవిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్లో ఇటీవల జరిగిన జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారిణి పేరూరి జ్యోతి వర్మను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.భవిష్యత్తులో పవర్ లిఫ్టింగ్ క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి వర్మ విజయాన్ని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**గుంటూర్, జూలై,31,(మనం న్యూస్):** :భారత దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# 36 నుండి 42 ఏళ్లకు పైగా విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులకు సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ , జిల్లా పోలీస్ అధికారులు.



**గుంటూరు జూలై 31** (మనం న్యూస్ ప్రతినిధి) గుంటూరు జిల్లా పోలీసు శాఖలో సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరఫున జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ , ఇతర జిల్లా పోలీసు అధికారులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు, పోలీసు శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు. ముఖ్యంగా నక్సలిజం, రౌడీయిజం ప్రభావం ఎక్కువగా ఉన్న కాలంలో చట్ట పరిరక్షణ, శాంతిభద్రతల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. అలాగే, ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడంతో పాటు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది, సమాజంలో మంచి స్థాయికి చేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సేవా కాలంలో వారికి అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు కూడా ఎస్పీ గారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**పదవీ విరమణ పొందిన అధికారులు:**

- 1,ఎం. గంగాధర్ రావు (అఖిఐ-1296) - ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ - 42 సంవత్సరాల సర్వీస్,2 టీ. హైమ రావు (అఖిఐ-2348) - తెనాలి -2 టౌన్ పోలీస్ స్టేషన్ - 37సంవత్సరాల సర్వీస్, 3. ఎం. రమేష్ బాబు - (ఏఛి-1527 ) -తె నాలి 2 టౌన్ పీస్,36 సంవత్సరాల సర్వీస్.- 4. ౧ బసవయ్య -అఖ ఏఛి 809 - ౣఅఖ గుంటూరు 42 సంవత్సరాల సర్వీస్, 5 శ్రీ ఆ. శ్రీనివాసరావు (2076) తెనాలి తాలూకా పోలీస్ స్టేషన్ 36 సంవత్సరాల సర్వీస్.ఉద్యోగ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ,వారి భవిష్యత్తు జీవితం మరింత సంతోషకరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్పీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఆర్ఐలు సురేష్ బాబు వెల్ఫేర్, ఎం టీ ఆర్ ఐ శ్రీహరిరెడ్డి,పోలీస్ అసోసియేషన్ నాయకులు, సీఐ శివ ప్రసాద్ లాలపేట పీస్ సాంబశివరావు,ఎం.లక్ష్మయ్య,పీఆర్వో శ్రీనివాసరావు మరియు సహ ఉద్యోగులు బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన ఎం. సులోచన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు



గుంటూరు జులై 31 (మనం న్యూస్ ప్రతినిధి )శుక్రవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా జిల్లా పోలీస్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్( ఏవో )గా బాధ్యతలు స్వీకరించిన ఎం. సులోచన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఎం. సులోచన, గతంలో వెంకటగిరి ఏపీఎస్పీ విభాగంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ, బదిలీపై గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయానికి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

# 61వ డివిజన్లో ఉత్సాహంగా 'ఇంటింటికి తెలుగుదేశం'



**విజయవాడ, సెంట్రల్ జూలై 31 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 61వ డివిజన్లో ఉత్సాహంగా నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం పాత పాయకాపురంలోని వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద నుంచి టీడీపీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కూటమి ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సూచనలకు అనుగుణంగా సేవలు అందించడమే 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



**విజయవాడ, ఇంద్రకీలాద్రి జూలై 31 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎస్సీఎల్ఏ (ఇఇఔఅ), ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి శుక్రవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం జయలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ వి.కె. శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన నేపథ్యం: ఎఎస్ఆర్ విమానాశ్రయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జీఎంసీ కమిషనర్ కె. మయూర్ అశోక్



అల్లూరి సీతారామరాజు (అఖిఖ) అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి గౌరవ భారత ప్రధానమంత్రి వర్యులు విచ్చేస్తున్న శుభ తరుణంలో, ఎఱ కమిషనర్ కె. మయూర్ అశోక్ విమానాశ్రయ పరిసరాలలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పార్కింగ్ సదుపాయాలు: సభకు విచ్చేసే ప్రజలు, అధికారుల వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ ప్రాంగణాల పర్యవేక్షణ. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు: పారిశుధ్యం లోపించకుండా తాగునీరు, తగినన్ని తాత్కాలిక టాయిలెట్ల సదుపాయం.సభా ప్రాంగణం (స్టేజ్): గౌరవ ప్రధాని పాల్గొనే ప్రధాన వేదిక డిజైన్, లైటింగ్, మరియు విఐపి ఏర్పాట్ల పరిశీలన.పారిశుధ్య నిర్వహణ: ప్రాంగణమంతారోడ్ల పరిశుభ్రత మరియు నిరంతర క్లీనింగ్ సిబ్బంది నియామకం.పర్యటనను అత్యంత విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి



### 7వ డివిజన్లో టీడీపీ డోర్-టు-డోర్లో గద్దె అనూరాధ

**విజయవాడ, తూర్పు జూలై 31 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ తెలిపారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని 7వ డివిజన్లో బోయపాటి మాధవరావు వీధి, అట్లూరి పరమాత్మ వీధి ప్రాంతాల్లో నిర్వహించిన 'డోర్-టు-డోర్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గద్దె అనూరాధ మాట్లాడుతూ, ఖ్థానికంగా డ్రైనేజీ సమస్యను కొందరు తమ దృష్టికి తీసుకువచ్చారని, దానిని ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సంక్షేమంతో పాటు అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంతో పాటు రాజధాని అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పడమట సతీష్చంద్ర, గుమ్మడి గురుప్రసాద్, దయాల శిరీషా గాంధీ, దోమకొండ రవి, నాగమోతు రాజా, కె.శివలక్ష్మి, పెనుగొండ శ్రీనివాస్, రెపాకుల శ్రీనివాస్, పడమట సాయిపవన్, వడ్లమూడి వంశీతో పాటు బూత్, క్లస్టర్ ఇన్చార్జీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




**మనం న్యూస్ కోడూరు జూలై 31** అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమితులైన విక్కుర్తి కి ఘన సన్మానం విశ్వహిందూ పరిషత్ అవనిగడ్డ ప్రఖండ ఆధ్వర్యంలో వికృతి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలు, శాలువాలతో సత్కరించి సనాతన ధర్మం యొక్క విశిష్టతను తెలియజేసి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల గురించి కొన్ని దేవాలయాల పునరుద్ధరణ గురించి తెలియజేసి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ అవనిగడ్డ ప్రఖండ అధ్యక్షులుకమ్మిలి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారినేతృత్వంలోవిక్కుర్తి శ్రీనివాసరావుని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో... విశ్వహిందూ పరిషత్ అవనిగడ్డ ప్రఖండ ప్రధాన కార్యదర్శి పూత బోయిన వెంకట సుబ్రహ్మణ్యం₹(పాములు), ఉత్తరాంధ్ర ప్రాంత సమరసత సహ ప్రముఖ్.లింగం బసవశంకరరావు అవనిగడ్డ ప్రఖండ ఉపాధ్యక్షులు.మానేపల్లి విజయ్ కుమార్₹, మఠ ప్రముఖ్, అవనిగడ్డ ధర్మాచార్యులు.అన్నపురెడ్డి కృష్ణ,హిందూ ప్రముఖులుగంగు దేవరాజ వరప్రసాద్అవనిగడ్డ,నాగాయలంక, కోడూరు ఖండ ప్రముఖ్ లు గరిగిపాటి హరిబాబు, లంకే వర్మ, కోడూరు మండలం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కోట సత్యనారాయణ,₹ మరియు పూతబోయిన లంకేశ్వరరావ కోడూరు శ్రీనివాసరావు, పులిగడ్డ వెంకటేశ్వరరావు, సనకా రాధాకృష్ణ₹ తదితరులు పాల్గొన్నారు

# జీ.వో.నెం 77ను రద్దు చేయాలి

- ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బందెల నాసర్ జీ




**గుంటూరు జూలై 31 (మనం న్యూస్ ప్రతినిధి):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐయస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యాశాక మంత్రి నారా లోకేష్ గారు విద్యారంగానికి ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ గుంటూరు నగరంలోని హిమని సెంటర్ గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చెపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యా రంగ సమస్యల నిలయంగా మారిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీల విద్య వరకు అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించక దశాబ్ద కాలంగా ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వార్డెన్ పోస్టులు భర్తీ కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగి గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో డ్రాప్ అవుట్స్ పెరిగిపోతున్నాయని డిగ్రీ బీటెక్ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్ చేతికి రాక కళాశాల చుట్టూ తిరుగుతున్నారని రాష్ట్రంలో 6,400 కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పెండింగ్లో ఉండిపోవడం వలన దిక్కుతోచని స్థితిలో విద్యార్థులను నిట్టేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆందోళన ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ,పాలిటెక్నికల్ ఐటిఐ. కళాశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి తేవాలని కోరారు. గుంటూరు జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్నాయి రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలను గాలికి వదిలేసి నిధులు కేటాయించక విద్యార్థులు తక్కువ ఉన్నారని నెపంతో చాలా వరకు డిపార్ట్మెంట్లను క్లోజ్ చేస్తున్నారని యూనివర్స్ లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు మూడు వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీ విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతుందని. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత పీజీ చదువుకునే కలలు కొంటున్న విద్యార్థులకు జీవో నెంబర్ 77 వలన వారికి ఫీజు రీయంబర్స్మెంట్ వర్తించకపోవడం చాలా వరకు పీజీ కళాశాలలు మూతపడడం వలన విద్యార్థులు ఉన్నత విద్య కు దూరమవుతున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో అధికారంలోనికి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తానని చెప్పి ఇంతవరకు దాన్ని ఊసే పట్టకపోవడం విద్యార్థులను మోసం చేయడమని మండిపడ్డారు ఈ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి అమర్నాథ్ గుంటూరు నగర నాయకులు అజయ్, మహేష్, వెంకటేష్, సతీష్, భాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్తో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

### 14వ డివిజన్లో 'వన్ మంత్-వన్ వార్డు'లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కలెక్టర్



**విజయవాడ, తూర్పు జూలై 31 (మనం న్యూస్):** 'వన్ మంత్-వన్ వార్డు' కార్యక్రమం ద్వారా ప్రజల దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరిస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. శుక్రవారం 14వ డివిజన్లోని నల్లూరివారి కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశాతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలకు ఈ వేదిక ద్వారా పరిష్కారం లభిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజాదర్బార్లో పాల్గొని ప్రతి వినతిని ఓపికగా విని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్ల రమేష్, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, రాధారపు యల్లబాబు, పోతంశెట్టి నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, యడ్లపల్లి నాగరాజు, గరికపాటి బద్రి, రేపాకుల ప్రసాద్, కొక్కిరి తిరుపతయ్య, రాయి రంగమ్మ, మైలమూరి పీరుబాబు, మొకర ఆదిబాబు, షేక్ ఫాతిమా, సుంకర వెంకన్న, కొండల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు



**విజయవాడ, తూర్పు జూలై 31 (మనం న్యూస్):** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం 11వ డివిజన్ పటమట రైతుబజార్ సమీపంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో వీరపనేని పుష్పవతి-వీరపనేని బాలకోటయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కంటి పరీక్షలతో పాటు మొబైల్ ఆపరేషన్ థియేటర్ల ద్వారా కాటరాక్ట్ శస్త్రచికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్లిష్టమైన రెటినా సమస్యలున్న రోగులను చెన్నైకి తరలించి ఉచితంగా చికిత్స అందించనున్నట్లు తెలిపారు. సాధారణంగా లక్షల రూపాయల వ్యయం అయ్యే శస్త్రచికిత్సలను కూడా ఈ శిబిరంలో ఉచితంగా నిర్వహించడం సేవా కార్యక్రమానికి నిదర్శనమని కొనియాడారు. ఈ నెల 6వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. శిబిరం ఏర్పాటులో కృషి చేసిన వీవీ రామారావు, వీరపనేని రవీంద్ర, కోనేరు రాజేష్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వీవీ రామారావు మాట్లాడుతూ స్థానిక ప్రజలు శిబిరాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని కోరగా, కోనేరు రాజేష్ ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాదెళ్ల రాజేష్, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సురేష్, పొట్లూరు సాయిబాబు, భానుప్రకాష్, బంగారు మురళీకృష్ణ, చలసాని రమణ, దేవరపల్లి ఆంజనేయులు, గద్దె రమేష్, కోడూరు ఆంజనేయ వాసు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో సమస్యలకు పరిష్కారం



## ▸▸ తల్లికి వందనం ఫిర్యాదులను ప్రభుత్వానికి పంపిస్తున్నాం: బొండా ఉమా

**విజయవాడ, సెంట్రల్ జూలై 31 (మనం న్యూస్):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సింగ్నగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధతో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ, ప్రజలు సమర్పించే ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం జరిగే వరకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వెంటనే పరిష్కారం సాధ్యం కాని సమస్యల విషయంలోనూ ఎప్పటికి పరిష్కారం అవుతుందనే సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. దీంతో ప్రజాదర్బా ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ప్రధానంగా 'తల్లికి వందనం' పథకం లబ్ధి అందని వారు పెద్ద సంఖ్యలో ప్రజాదర్బారుకు వచ్చారని, వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రత్యేక సంఖ్యలు కేటాయించి ప్రభుత్వానికి పంపిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన మ్యాపింగ్ విధానం కారణంగా కొందరు అర్హులు లబ్ధి కోల్పోయారని, వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ఇంటింటికి తెలుగుదేశంతో ప్రజల వద్దకే...

ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, కొందరు ఇంటి స్థలాల సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మంచి పాలనకు నిదర్శనమని, అదే లక్ష్యంతో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం కొనసాగుతోందని ఆమె వివరించారు. కార్యక్రమంలో అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24వ డివిజన్ గిరిపురంలో 'ఇంటింటికీ తెలుగుదేశం'లో బొండాఉమా



**విజయవాడ, సెంట్రల్ జూలై 31 (మనం న్యూస్):** ప్రతి కుటుంబానికి ఇంటిపై పూర్తి యాజమాన్య హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం 24వ డివిజన్ గిరిపురంలోని గాస్పెల్ పాల్ చర్చ్ వద్ద నుంచి నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం-సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బొండా ఉమా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి అనే మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని చెప్పారు. ప్రజల వద్దకే వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడం, సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.సెంట్రల్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా నివసిస్తున్న అనేక కుటుంబాలకు ఇప్పటికీ ఇళ్లపై పూర్తి యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసేలా కృషి చేశామని, ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు దశలవారీగా ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్లు చేపట్టి పూర్తి హక్కులు కల్పిస్తున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలో సుమారు 2,578 కుటుంబాలు వివిధ భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వాటర్బాడీలు, పట్టా భూముల నమోదుతో ఏర్పడిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేవినేని గాంధీపురం, పసుపుతోట, ఓల్ గిరిపురం, న్యూ గిరిపురం, కస్తూరిబాయిపేట, అంబేద్కర్ కాలనీ, సుందరయ్యనగర్, ఇందిరా కాలనీ తదితర ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇజ్జడ దుర్గారావు, గుడ్డేటి మురళి, గాజుల బ్రదర్స్, గడ్డం రాజు, అంకాలు, దుర్గా, మౌనిక, రామకృష్ణ, ఇమ్రాన్, బెనర్జీ, మోషే తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానికులు పాల్గొన్నారు.

# కూటమి సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు



## ▸▸ 42వ డివిజన్లో 'ఇంటింటికి తెలుగుదేశం'లో బుద్దా వెంకన్న

**విజయవాడ, పశ్చిమ జూలై 31 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న అన్నారు. శుక్రవారం 42వ డివిజన్ ప్రియదర్శిని కాలనీలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ను రూ.4 వేలకు పెంచడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 'తల్లికి వందనం' వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఒక్క విద్యార్థికే పరిమితమైన సహాయాన్ని, ప్రస్తుతం అర్హులైన ప్రతి విద్యార్థికి అందిస్తున్నామని చెప్పారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, ఎక్కడైనా అవకతవకలు జరిగాయని ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని మంత్రి నారా లోకేష్ చేసిన సవాల్ను గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ మల్లెల ఈశ్వర్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, డివిజన్ అధ్యక్షుడు పత్తి నాగేశ్వరరావు, సంతోష్, జనసేన నాయకురాలు అనూష, పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివాజీ, నెలకుర్తి వెంకటరావు, కాకొల్లు సురేష్, స్రవంతి, అలీ తదితరులు పాల్గొన్నారు.

# 30-35 ఏళ్ల సేవలకు పోలీసు శాఖ ఘన వీడ్కోలు



## ▸▸ పదవీ విరమణ పొందిన 10 మంది అధికారులను సత్కరించిన పోలీస్ కమిషనర్

**విజయవాడ, సెంట్రల్ జూలై 31 (మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్లో పదవీ విరమణ పొందిన 10 మంది పోలీసు అధికారులకు శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఐపీఎస్ ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు సేవలు అందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. సమాజాన్ని అర్థం చేసుకుంటూ బాధితులకు తక్షణ న్యాయం, సహాయం అందించే అవకాశం పోలీసు శాఖలోనే ఉంటుందని చెప్పారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, బాధితుడికి న్యాయం చేసినప్పుడు కలిగే ఆత్మసంతృప్తి అమూల్యమని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. ఉద్యోగ విరమణ ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలు లేదా ఇతర పెట్టుబడుల పేరుతో మోసాలకు గురికావద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (టెక్నికల్ వింగ్) ఎ.వి.ఆర్.పీ.బి. ప్రసాద్, అదనపు డీసీపీ (క్రైమ్) ఎం. రాజారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. సునీత, ఇన్స్పెక్టర్ ఐ.డి. సువర్ణరాజు, ఎస్ఐ జి. లాచిరాం, రిజర్వ్ ఎస్ఐ వి. వీరరాజు, ఏఎస్ఐ ఎం.ఎస్. రామకృష్ణ, ఏఎస్ఐ జె. మన్మధరావు, రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ టి. వీరరాజు, హోంగార్డు పి. భాస్కరరావును సత్కరించారు.కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ డా. తిరుమలేశ్వరరెడ్డి ఐపీఎస్, అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత ఐపీఎస్, సీఎస్డబ్ల్యూ డీసీపీ బి. సత్యనారాయణ, ఏఆర్ ఏసీపీ ప్రేమ్కుమార్, ఆర్ఐలు, పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో సమస్యలకు పరిష్కారం

## 52వ డివిజన్లో వినతులు స్వీకరించిన బుద్దా వెంకన్న



విజయవాడ, పశ్చిమ జూలై 31( మనం న్యూస్): ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పశ్చిమ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 52వ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యలకు సంబంధించిన పలు వినతులను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ మల్లెల ఈశ్వర్, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర చంటి, 52వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ, నల్లబిల్లి కనకారావు, గణప రాము, పాలాంటి గంగాధర్, సోలంకి రాజు, చీపుళ్ల వెంకటేశ్వరరావు, గోలి శీను, అశోక్, దేవర కళ్యాణ్, నాగోటి వెంకటేష్, రమేష్నాయుడు, మాచర్ల నరసింహారావు, దుర్గారావుతో పాటు డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్గత జల రవాణాపై కేంద్రం ప్రత్యేక దృష్టి

- జల్ వాహక్ పథకం వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి
- లోక్‌సభలో ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్న




విజయవాడ తూర్పు, జూలై 31 (మనం న్యూస్): దేశంలో అంతర్గత జల రవాణాను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జల్ వాహక్' పథకం పురోగతిపై విజయవాడ లోక్సభ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్సభలో ప్రశ్నించగా, కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమగ్ర వివరాలు వెల్లడించారు. మంత్రి సమాధానం ప్రకారం, జల్ వాహక్ పథకం కింద ఇప్పటివరకు 12 మంది కార్గో యజమానులు నమోదు చేస ుకోగా, వారిలో ఏడుగురికి ఆమోదం లభించింది. అయితే ఇప్పటివరకు ఎవరూ ప్రోత్సాహకాల కోసం క్లెయిమ్ దాఖలు చేయకపోవడంతో ఎలాంటి ఆర్థిక ప్రోత్సాహకాలు విడుదల కాలేదని తెలిపారు. జాతీయ జలమార్గం-1 (వారణాసి- కోల్కతా), జాతీయ జలమార్గం-2 (కోల్కతా-పాండు) మార్గాల్లో ప్రస్తుతం షెడ్యూల్ సేవలు కొనసాగుత ున్నాయని, ఈ మార్గాల్లో ఎనిమిది అంతర్గత జల రవాణా నౌకలు సేవలందిస్తున్నాయని వివరించారు. కోల్కతా-వారణాసి మార్గంలో నౌకల సగటు సామర్థ్య వినియోగం 79.34 శాతం, కోల్కతా-పాండు మార్గంలో 71.05 శాతంగా నమోదైందని తెలిపారు. ఒక్కో ప్రయాణానికి సగటు వ్యయం వరుసగా రూ.21.44 లక్షలు, రూ.33.32 ల క్షలుగా ఉందన్నారు.టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బిర్లా వైట్ సిమెంట్ తదితర సంస్థలు జల్ వాహక్ పథకంపై సాన ుకూల స్పందన వ్యక్తం చేశాయని, షెడ్యూల్ సేవలతో అంతర్గత జల రవాణాపై విశ్వాసం పెరిగి సరుకు రవాణా మరింత సులభతరమైందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.2025-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ జలమార్గాలు-1, 2పై నిర్వహించిన షెడ్యూల్ సేవలు వార్షిక లక్ష్యంతో పోలిస్తే 104.7 శాతం సరుకు రవాణా వృద్ధిని నమోదు చేశాయని మంత్రి తెలిపారు. తక్కువ వ్యయంతో, పర్యావరణహిత సరుకు రవాణాను ప్రోత్సహించే దిశగా కేంద్రం చర్యలు కొనసాగిస్తోందని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో జలమార్గాల అభివృద్ధి, సరుకు రవాణా అవకాశాల విస్తరణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

# ఆరోగ్య పరిశోధనకు కేంద్రం పెద్దపీట

- దేశవ్యాప్తంగా 4,925 పరిశోధన ప్రాజెక్టులకు ఆమోదం
- లోక్‌సభలో ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ తూర్పు జూలై 31 (మనం న్యూస్): దేశంలో ఆరోగ్య పరిశోధన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. విజయవాడ లోక్సభ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్రావు జాదవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి సమాధానం ప్రకారం, 'ఆరోగ్య పరిశోధన ప్రోత్సాహం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి' కేంద్ర రంగ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 4,925 ఆరోగ్య పరిశోధన ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటిలో 1,796 ప్రాజెక్టులు పూర్తికాగా, 1,801 ప్రాజెక్టులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. మరో 1,282 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉండగా, 46 ప్రాజెక్టులు వివిధ కారణాలతో నిలిచిపోయినట్లు తెలిపారు.కొనసాగుతున్న ప్రాజెక్టుల్లో 285 ఒక ఏడాది లోపు, 587 ప్రాజెక్టులు ఒకటి నుంచి రెండు సంవత్సరాల్లో, 619 ప్రాజెక్టులు రెండు నుంచి మూడు సంవత్సరాల్లో, 310 ప్రాజెక్టులు మూడు సంవత్సరాలకు పైగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు.ఈ పథకం పూర్తిగా కేంద్ర రంగ పథకం కావడంతో రాష్ట్రాల వారీగా నిధుల కేటాయింపు ఉండదని, కేంద్ర బడ్జెట్లో కేటాయించిన నిధులను అవసరాలకు అనుగుణంగా మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్లు (ఎంఆర్యూలు), మోడల్ గ్రామీణ ఆరోగ్య పరిశోధన యూనిట్లకు (ఎంఆర్హెచ్ ఆర్యూలు) నేరుగా విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.2023-24 నుంచి 2025-26 వరకు ఎంఆర్యూల ద్వారా 1,100 పరిశోధన ప్రాజెక్టులు పూర్తికాగా, 687 శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. అలాగే 16 కొత్త సాంకేతికతలు, ప్రక్రియలు, పేటెంట్లు లేదా ప్రజారోగ్య మార్గదర్శకాల రూపకల్పనలో వినియోగించే పరిశోధన ఫలితాలు వెలువడ్డాయి. ఎంఆర్హెచ్ఆర్యూల ద్వారా 158 ప్రాజెక్టులు పూర్తికాగా, 140 పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని మంత్రి తెలిపారు.పరిశోధన సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఎనిమిది మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్లను 'సెంటర్స్ ఆఫ్ రీసెర్చ్ ఎక్సలెన్స్'గా ఉన్నతీకరించినట్లు తెలిపారు. అదనంగా ఐదు ప్రైవేట్ వైద్య కళాశాలల్లో కొత్త పరిశోధన యూనిట్లను ఏర్పాటు చేశామని, గ్రామీణ ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర సమాచారం కోసం వార్షిక జనాభా ఆధారిత ఆరోగ్య సర్వేను కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్లో ఆరోగ్య పరిశోధన, వైద్య విద్య, ప్రజారోగ్య రంగాలకు మరిన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు తీసుకురావాలని కేంద్రాన్ని నిరంతరం కోరుతున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. రాష్ట్రంలోని యువ వైద్యులు, పరిశోధకులకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించే దిశగా కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# 9వ డివిజన్లో డోర్-టు-డోర్ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్


**విజయవాడ, తూర్పు జూలై 31( మనం న్యూస్):** అర్హతే ప్రామాణికంగా ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. తూర్పు నియోజకవర్గంలోని 9వ డివిజన్ పటమటలంక పెద్ద రామాలయం సమీపంలో శుక్రవారం నిర్వహించిన 'డోర్-టు-డోర్' టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వివక్ష లేకుండా సంక్షేమాన్ని అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలకు వివరించేందుకే డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నివాసి సగ్గుర్తి రామకృష్ణ అనారోగ్య చికిత్స కోసం ఆర్థిక సాయం కోరగా, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన వ్యక్తిగత నిధుల నుంచి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, కాంతిశ్రీ, బొర్రా గాంధీ, షబ్బీ, ముమ్మనేని ప్రసాద్, చిప్పల సుబ్బారావు, గల్లా రవి, చిలకలపూడి లక్ష్మీనరసింహ, కెల్లా రమేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ అంశంపై ఉద్యమానికి వైఎస్సార్సీపీ సన్నాహాలు

- ఆగస్టు 2న 'వీ కన్వెన్షన్' సమావేశాన్ని విజయవంతం చేయాలని వెలంపల్లి పిలుపు

**విజయవాడ, పశ్చిమ జూలై 31 (మనం న్యూస్):** డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాహ్మణవీధిలోని వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో యువకులు, విద్యార్థులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఆగస్టు 2న 'వీ కన్వెన్షన్ హాల్'లో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనివల్ల వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నదని అన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఆగస్టు 2న నిర్వహించే సమావేశానికి నియోజకవర్గంలోని యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# డీఎస్సీపై వైసీపీ నేతల రాద్ధాంతం హాస్యాస్పదం



- వైసీపీ నేతలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.
- వైసీపీ నేతలకు ఇప్పుడు మొసలి కన్నీళ్లు!
- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

నందిగావు,జులై,31(మనం న్యూస్)ః డీఎస్సీ-2025పై వైసీపీ నేతలు చేస్తున్న నిరాధార ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఆమె అన్నారు. డీఎస్సీ పరీక్షలపై ఏవైనా అనుమానాలు లేదా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను ఆశ్రయించి వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. వైసీపీ నేతలు గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఏం చేశారో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగుల ఆశలను నీరుగార్చిన వైసీపీ నేతలు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తుంటే ఓర్వలేక విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నియామక ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు ఉందా? అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోయిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, గత ప్రభుత్వం వదిలివెళ్లిన ఆర్థిక భారాన్ని సైతం అధిగమిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి గురించి వైసీపీ నేతలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి యువతను మభ్యపెట్టడం తమ ప్రభుత్వ విధానం కాదని అన్నారు.

# రైతు తీవ్ర నష్టాల్లో కూరుకు పోయారు

- పంటల సమస్యలపై కలెక్టర్ కి వినపత్రం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు



**విజయవాడ,జులై31(మనం న్యూస్)**: మినుము రైతులకు రావలసిన ఇన్సూరెన్స్ పరిహారం మరియు ఇతర పంటల సమస్యలపై విజయవాడ, నల్లూరివారి కల్యాణ మండపంలో జరుగుతున్న పీజీఆరెస్ లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా కి వినతిపత్రం అందజేసిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు అవినాష్,నందిగామ మాజీ ఎమ్మెల్యే నందిగామ ఇంచార్జ్ మొండితోక జగన్మోహన్ రావు,జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు. నందిగామ నియోజకవర్గానికి చెందిన మినుము రైతులకు రావలసిన ఇన్సూరెన్స్ పరిహారం మరియు ఇతర పంటల సమస్యలపై కలెక్టర్ కి వినపత్రం ఇచ్చాం.రాష్ట్రంలో మిర్చి, వరి, మినుము, పొగాకు, పత్తి పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు.మినుము రైతులకు తక్షణమే పంట ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, నష్టపరిహారం అందేలా చూడాలి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తక్షణమే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు అని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో దాదాపు 3,500 హెక్టార్లలో మినుము పంట సాగవుతోంది .. దురదృష్టవశాత్తు ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ జాబితాలో మినుము పంటను చేర్చకపోవడం శోచనీయం. పెసర వంటి పంటలకు ఇన్సూరెన్స్ ఇచ్చి, మినుము పంటకు ఆ సౌకర్యం కల్పించకపోవడం సరికాదు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో మినుము పంటకు ఇన్సూరెన్స్ ఇవ్వడంతో పాటు పంట నష్టపరిహారం కూడా వచ్చిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో లభించని సబ్సిడీలు: డీజిల్, కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగి సాగు వెచ్చం తీవ్రంగా పెరిగిపోయాయి. ప్రభుత్వ పరిధి నుండి ఇన్పుట్ సబ్సిడీ గానీ, క్రాప్ ఇన్సూరెన్స్ గానీ అందడం లేదన్నారు. పంటలు పాడైపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో ఉచిత బీమా ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, పాడైన ప్రతి ఎకరానికి ఈ-క్రాప్ నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట,నందిగామ,తిరువూరు,మైలవరం నియోజకవర్గాల్లో పత్తి, మిర్చి పంటలు అధికంగా సాగు చేస్తున్నారు పంటలకు సంబంధించి పిఎం ఫసల్ భీమా యోజన గడువు జూలై 31తో ముగిసిపోనుండటంతో రైతులు తీవ్ర గందరగోళానికి గురువుతున్నారు జిల్లాలో ఇంకా సుమారు 30 శాతం మంది పత్తి రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించలేదని, వారికి మరో 15 రోజుల పాటు గడువు పొడిగించాలని డిమాండ్ చేస్తున్నాం. మిర్చి పంటకు ఎకరాక్కు1,400 కట్టాలని చెప్తున్నారు, అయితే ప్రస్తుతం ఇంకా నారు దశలోనే ఉందని, వర్షాలు అనుకూలిస్తే తప్ప పంట వేసే పరిస్థితి లేదు . ఇంకా నాట్లు వేయకుండా, ఈ-క్రాప్ నమోదు కాకుండానే జూలై 31 ఆఖరు తేదీ అని ప్రభుత్వంచెప్పడం సబబు కాదు మిర్చి పంట ఇన్సూరెన్స్కు ఆగస్టు చివరి వరకు సమయం ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కలెక్టర్ ని కోరాము .

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



- ప్రజా దర్బారులో సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..
- అధికారులకు తక్షణ పరిష్కార ఆదేశాలు..

**నందిగామ,జులై31(మనం న్యూస్)**: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం 1వ వార్డు అనాసాగరంలో నిర్వహించిన ప్రజా దర్బారు కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడంతో పాటు, సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నందిగామ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమం అందిస్తూ.. అభివృద్ధి చేస్తూ.. నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బారులు నిర్వహిస్తున్నామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నందిగామను మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,వివిధ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.




# మిరప నర్సరీలను తన్నిఖీ చేసిన ఉద్యానవన శాఖ కమిషనర్



**నందిగామ,జులై31(మనం న్యూస్)**: నందిగామ మండలంలో పలు గ్రామాలలో ఉద్యాన శాఖ కమిషనర్ డి. శ్రీనివాసలుపర్యటించారు. నందిగామ మండలం లో ఈ కార్యక్రమాలో భాగంగా అనేక మిరప నర్సరీలను తనిఖీ చేసారు, మిరప నారు సస్య రక్షణ మరియు అనేక మంది మిరప పండించే రైతులతో ఈ సంవత్సరం ఎల్ నీనో ప్రభావం గురించి చర్చించారు.ఇటువంటి పరిస్థితుల్లో మిరప రైతులు అవలంబించాల్సిన చార్యలు గురించి వివరించారు (పి.ఎం.డి.ఎస్) రైతులు అందరు కచ్చితంగా 'మిరప పంట భీము చేయించు కోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యావ శాఖ అధికారి పి. బాలాజీ, మండల ఉద్యాన అధికారిణి టి.వర్ధని,ఎపిఎంఐ పి డి. దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఉచిత నేత్ర పరీక్షలు



**నందిగామ,జులై31(మనం న్యూస్)**: నందిగామ మండలం, అనాసాగరం జెడ్పిహెచ్ స్కూల్ నందు శుక్రవారం మధ్యాహ్నం నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఉచిత నేత్ర మరియు కేన్సర్ పరీక్షలు మరియు జాగ్రత్తలు మరియు అవగాహన తెలియచేశారు. ఈ కార్యక్రమం లో 475 విద్యార్థిని, విద్యార్థులు నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ చైర్మన్ యర్రంరెడ్డి గాంధీ,లక్ష్మి పద్మజ,దివ్యవాణి, ప్రసాద్, సీతారామయ్య, అమరయ్య, డాక్టర్ చిన్నా, ప్రధానోపాధ్యాయులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు హనుమాన్ రాజు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కంచికచర్ల జూ 31 (మనం న్యూస్)**: విద్యుత్ లైన్ల మరమ్మతులు, కొత్త లైన్ ఏర్పాటు పనుల కారణంగా కంచికచర్ల సెక్షన్ పరిధిలో శనివారం 33/11 కేవీ మరమ్మత్తుల ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ కంచికచర్ల కార్యనిర్వాహక ఇంజనీర్ దిబ్బయ్య తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచే ప్రాంతాలు:కంచికచర్ల టౌను మొత్తం, గొట్టుముక్కల, పేరకులపాడు, పొన్నవరం, జమ్మరం బోదాడ నందలూరు తాటిగుమ్మి గోకరాజు పల్లి , పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగును ఈ నేపథ్యంలో గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

## శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో హుండీ కానుకల లెక్కింపు. ఈవో పి.వి.కె. సీతారావమ్మ

**నందిగామ,జులై31(మనం న్యూస్)**: నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆగస్టు మూడో తేదీ సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి.వి.కె.సీతారావమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు,ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.దేవాదాయ శాఖ నిబంధన కనుగుణంగా ఉదయం 9 గంటలకు జరిగే హుండీ కానుకల లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొనాలని ఆలయ ఈ.వో.సీతారావమ్మ,, కమిటీ చైర్మన్ మాధవరావు తెలిపారు.

# అంగరంగ వైభవంగా సత్యమ్మ అమ్మవారి శాకంబరీ ఉత్సవాలు ముగింపు

- అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ హోం శాఖా మంత్రి వసంత నాగేశ్వరావు



**నందిగామ,జులై31(మనం న్యూస్)**: నందిగామ మండలం అంబర్పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం లో నిర్వహిస్తున్న శాకంబరీ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి ఆలయ అర్చకులు సుబ్బారావు శర్మ, కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు, విశేష పుష్ప, కుంకుమార్చన పూజలు వేదోక్తంగా జరిగాయి. శాకంబరీ ఉత్సవాల్లో అమ్మవారికి పూజల చేసిన ఆకుకూరలు, కూరగాయలతో భక్తుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరావు ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో పీవీకే సీతారావమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణ చేశారు. సత్యమ్మ అమ్మవారి శాకంబరీ ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.